batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

13 సెప్టెంబర్ 2026
ఆదివారం

తాజా వార్తల సద్దిమూట


23 కిలోమీటర్లు వెనక్కి వెళ్ళిన

## అర్జెంటీనా సముద్రం

వెబ్ డెస్క్, బతుకమ్మ : అర్జెంటీనాలో సముద్రం 23 కిలోమీటర్లు వెనక్కి వెళ్లింది. దీంతో ఇది విపరీత ప్రకృతి వైపరీత్యమా,లేదంటే రానున్న ఉపద్రవానికి

మిగితా..2 లో






# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా..

### జోరుగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ..

### పప్పులు, గోధుమలు ఇచ్చి .. రేషన్ బియ్యం తీసుకుంటాం..



2 లో

పేదలు కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యం  పక్కదారి పడుతూ..పేదల బియ్యంతో పెద్దోళ్లు పీడీఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణా, దందా జోరుగా సాగిస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని రాయకూర్ గ్రామంలో పిడిఎస్ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా జోరుగా కొనసాగుతోంది. నెలవారీగా టన్నుల కొద్ది బియ్యం తరలిపోతోంది. ప్రతినెలా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమ రవాణాదారులు సిండికేటుగా ఏర్పడి పప్పులు, గోధుమలు ఇచ్చి.. రేషన్ బియ్యం తీసుకుని ఆటోలలో బియ్యం బస్తాలను తీసుకువచ్చి ఇళ్లలో, ఓ రేకుల షెడ్డులో డంపు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.భారీ మొత్తంలో జమచేసిన తర్వాత రాత్రి సమయాలల్లో  బొలెరో, టాటా ఏసీ వాహనాల్లో కోటగిరిలోని ఓ రైస్ మిల్లుకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

– రుద్రూర్, బతుకమ్మ న్యూస్

## గణేశ్ ఉత్సవాల సమన్వయ పర్యవేక్షణ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2 లో

హైదరాబాద్, బతుకమ్మ : హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్,పోలీస్ శాఖలు సమన్వ యంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గణేశ్ ఉత్సవాలు పర్యవే క్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమిం చాలని చెప్పారు. శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో హైదరా బాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షిం చారు. గణేశ్ ఉత్స వాల పర్యవే క్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవా లని ముఖ్య మంత్రి చెప్పారు. హైదరా బాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తా యని, శాంతిభద్రత లకు విఘాతం కలగకుం డా జాగ్రత్త వహిం చాలన్నారు. గణేశ్ ఉత్స వాలు, నిమజ్జన కార్యక్ర మాలు సాఫీగా సాగేందుకు నిర్వా హకుల నుంచి సహకారం ఉండాలని కోరారు.




2

## లోక్ అదాలత్‌లో ప్రజా ప్రయోజనాలే కలగలసి ఉన్నాయ్

### ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి దారావత్ దుర్గా ప్రసాద్

జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ వలన కక్షిదారులకు చట్టాల ప్రయోజనాలు త్వరితగతిన అందుతాయని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ దారావత్ దుర్గా ప్రసాద్ అన్నారు.జాతీయ లోక్ అదాలత్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం ఆయన న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.రాజీపద్ధతిన న్యాయ వివాదాలను పరిష్కరించుకున్న న్యాయార్థులు సంతోషకరమైన జీవనాన్ని కొనసాగిస్తారని తెలిపారు.సివిల్, క్రిమినల్ కేసులలో కోర్టు వెలుపల ఎన్నో పంచాయతీలు జరిగి చివరికి కోర్టులో రాజీపడి పరిష్కరించుకోవడం ముదావాహమని అన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులు అద్భుతమైన అవకాశాన్ని కల్పించి కక్షిదారుల మధ్య సూహృధ్భావ వాతావరణాన్ని కల్పిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.కక్షిదారులు న్యాయవాదులతో సంప్రదించి సముచితమైన పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరారు.

– నిజామాబాద్ లీగల్, బతుకమ్మ

## అసెంబ్లీ ముట్టడికి ఏబీవీపి యత్నం

### గేట్లు వద్ద ఏబీవీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు



2 లో

## రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు

- సీఎం పాపాల చిట్టా బయటపెట్టేందుకు ఈనెల 20న కొడంగల్ వస్తున్నాం
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

5 లో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్ ,  బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. సీఎం కుటుంబ సభ్యులు, మిత్రమండలి, అవినీతిలో రాటుదేలిన మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు.

– హైదరాబాద్, , బతుకమ్మ :

# లోక్ అదాలత్ లో ప్రజా ప్రయోజనాలే కలగలిసి ఉన్నాయ్



న్యాయసేవల చట్టంతో ఎనలేని ప్రయోజనాలు చేకూరుతాయని జడ్జి దుర్గా ప్రసాద్ వివరించారు. అదనపు జిల్లా కలెక్టర్ భుజంగ రావు మాట్లాడుతూ కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో ఎన్నో వెలుసుబాట్లు కోర్టులు కల్పిస్తున్నాయని అన్నారు. లోక్ అదాలత్ అంటేనే ప్రజా కోర్టులని ప్రజలు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్టులలో కోర్టు ఫీజు చెల్లించి సివిల్ కేసులు వేసినవారు వాటిని లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్న వాటికి తిరిగి కోర్టు ఫీజు చెల్లించడంలో జరుగుతున్న జాప్యాన్ని తొలగించడానికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే విదంగా అందరిని ప్రోత్సహించినామని నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ప్రకాష్ యాదవ్ తెలిపారు. పౌరుల మధ్య కక్షలు,కార్పణ్యాలు ఉండరాదనే లక్ష్యంతో ఉన్నామని,సమాజంలో శాంతిభద్రతలు సజావుగా ఉంటేనే సమాజానికి మంచిదని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జిలు వడ్డి హరి కుమార్,పాముజుల శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ ప్రజలకు న్యాయసేవలు అందించడంలో తమవంతు బాధ్యతలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక మంచి సమాజ నిర్మాణానికి న్యాయసేవ సంస్థ భాగస్వాములతో కలిసి నడుస్తున్నామని వారు పేర్కొన్నారు. సివిల్,రాజీపడదగిన క్రిమినల్ కేసులను త్వరతగతిన పరిష్కరించుకుని కక్షిదారులు తమ దైనందిన పనులలోకి వెల్లి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభిలషించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ మాట్లాడుతూ మునుటిలాగానే జాతీయ లోక్ అదాలత్ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ సంస్థ లక్ష్యాలు,ఆశయాలు వివరించారు. కార్యక్రమంలో జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్స్ అంబెం బాలరాజు,నూర్జహన్,చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్,డిప్యూటీ లీగల్ ఎయిడ్ మహమ్మద్ షాదుల్ల,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ శుభం,బాలాజీ,ప్రమోద్,సీనియర్ న్యాయవాదులు మాణిక్ రాజు,చిన్య నాయక్,ఆశ నారాయణ,రవి ప్రసాద్,పోలీస్ అధికారులు,ప్రభుత్వ,ప్రైవేట్ రంగ బ్యాంక్,భీమా కంపెనీల అధికారులు,కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగమాన్ షురూ హోగయా

**ప్రారంభమైన భారీ గణేష్ విగ్రహాలు ప్రతిష్టపానం**

**పెద్ద గణానాథుల తరలింపులకు కష్టాలు**

**రోడ్ల బ్లాక్ తోనే సామాన్యులకు ఇక్కట్లు**

నిజామాబాద్, బతుకమ్మ :గణేష్ నవరాత్రి ఉత్సవాలకు వేళయింది. ఈనెల 14న వినాయక చవితి పండగ ప్రారంభం కానుంది. తొమ్మిది రోజుల పాటు గణపతి చతుర్ధి వేడుకలు జరుగనున్నాయి. అందుకు ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయి. ఇప్పటికే గణేష్ మండళ్ళ నిర్వాహకులు సిద్ధమయ్యారు. పోలీసులు బందోబస్త్ కు సిద్ధం కాగా బల్దియా కూడా ఏర్పాట్లు చేసింది. ఈనెల 14న వినాయక పండగ కు ముందే గణపయ్య స్వాగతం ఏర్పాట్లు జరిగాయి. అయితే ప్రతి సారి గణపతి పండగ నాడు విగ్రహలు ప్రతిష్టపన జరుగడం సంప్రదాయం. కానీ ఈసారి గణేష్ ఆగమాన్ (స్వాగతం ) అప్పుడే ప్రారంభమాయ్యాయి. ముఖ్యంగా పెద్ద గణపతులను తరలించడం, మండపాలల్లో కూర్చుండా బెట్టే పనులు జరుగుతున్నాయి. ఎందుకంటే పెద్ద గణపతులు రవాణా వ్యయ ప్రయాసలు కూడినవి కావడం కూడా కారణం. 10 అడుగుల పైన ఉన్న గణపతులను భారీ ట్రాలీ లో క్రేన్ లు లేకుండా తరలించడం సాధ్యం కావడం లేదు. అంతే కాకుండా బడా గణపయ్యాలను ముందుగా పెట్టిన తరువాత డెకరేషన్, సరంజమా పనులు ఉండటం తో ప్రతి గల్లీలో, గ్రామాల్లో గణపతి ప్రతిష్టపన జరుగుతుంది. గణేష్ ఆగమాన్ వేడుకలు గా జరుగుతుంది. గత వారం రోజులుగా డిజే ల హోరు మోగుతుంది. ఒక వైపు గణేష్ ఉత్సవాలకు డిజే లకు అనుమతి లేదు.?బైండోవర్ జరుగుతుంది. కానీ స్పాట్ లో డిజే పిక్స్ తో పెద్ద గణేష్ విగ్రహాలకు ఆగమాన్ జోష్ గా సాగుతుంది. ఇక గణేష్ మండపాల ఏర్పాట్లు అంత ఆన్ లైన్ అనుమతులు జరుగుతుండగా,?రోడ్డు బ్లాక్ సామాన్యులు ఇక్కట్లు తప్పడం లేదు. గణేష్ ఆగమాన్ మాత్రం జోష్ గా సాగుతుంది. ఈ నెల 14 వరకు యూవత లో ఉత్సాహం నింపడం ఖాయం. ఇక భక్తులు,భజన పరులకు మాత్రం పక్షం రోజులు పండగ అని చెప్పాలి.

# గణేశ్ ఉత్సవాల సమన్వయ పర్యవేక్షణ

ఈ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్క రించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్వాహకులకు తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణేశ్ ఉత్సవాలకు సంబంధిం చి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. నిర్వాహకుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి తానే సమీక్ష నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. గణేశ్ మండపాలకు అతిథులను ఆహ్వానించిన సందర్భాల్లో ఆ వివరాలను నిర్వాహకులు స్థానిక కమిషనరేట్ కు అందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు అనుకోని పరిణామాలు జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా చర్యలు తీసుకునేందుకు నిర్వాహకులు అందించే సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని,?అయితే?మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు.ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్,బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిమజ్జన ప్రక్రియ సాఫీగా సాగడానికి చెరువుల వద్ద చుట్టూ క్రేన్లను ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ ,మహమ్మద్ అజారుద్దీన్,ఎంపీ వేం నరేందర్ రెడ్డి, నగర ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), హైడ్రా కమిషనర్లు, పోలీసు ఉన్నతాధికారులు,గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి ఏబీవీపి యత్నం

హైదరాబాద్, బతుకమ్మ :పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి దిగారు. అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకునేందుకు ఏబీవీపీ కార్యాలయాలు, కార్యకర్తల ఇళ్లలోకి చొరబడి ముందస్తు అరెస్టులు చేసినా?వెనక్కి తగ్గని వందలాది కార్యకర్తలు దఫాలవారీగా అసెంబ్లీ వైపు దూసుకెళ్లారు. శనివారం అసెంబ్లీ చివరి రోజున ముట్టడికి యత్నించిన ఏబీవీపీ నాయకులు, కార్యాకర్తలను గేట్ వద్ద నిలువరించి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టులు ఆపలేవు నిర్బంధాలు అడ్డుకోలేవు! విద్యార్థుల హక్కుల కోసం ఏబీవీపీ పోరాటం కొనసాగుతుంది అని పరిషత్ నాయకులు అన్నారు.

# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా..

**– మాఫియాగా పిడిఎస్ బియ్యం దందా..**

పిడిఎస్ బియ్యం దందా ఒక మాఫీయగా కొనసాగుతోంది. పిడిఎస్ బియ్యం సేకరిస్తున్న వారు కొంతమంది అధికారులతో సంబంధాలు ఏర్పచుకొని, ప్రజా ప్రతినిధులు ఇతరుల మద్దత్తు తీసుకుని పిడిఎస్ బియ్యం దందా నిర్వహిస్తున్నట్లు సమాచారం. సన్నరకం బియ్యానికి డిమాండ్ ఉండటంతో మిల్లర్లు ముందే ఇతర రాష్ట్రాలకు బియ్యాన్ని రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల రుద్రూర్ గ్రామంలోని జేయన్సీ కాలనీలో గల ఓ ఇంట్లో పిడిఎస్ రేషన్ బియ్యం నిల్వ ఉందన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఇలా పిడిఎస్ రేషన్ బియ్యం దందా యథేచ్చగా కొనసాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పిడిఎస్ రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# 23 కిలోమీటర్లు వెనక్కి వెళ్ళిన అర్జెంటీనా సముద్రం

సంకేతమా లేక?మహా ప్రళయానికి నాంది ప్రస్తావన జరుగుతుందా అన్న వ్యాఖ్యలు వాదనలు శాస్త్రీయ , సామాన్య వర్గాలలో చర్చలు జరుగుతున్నాయి. అయితే అర్జెంటీనా లోని మార్ డెల్ ప్లాటా అనే ప్రాంతంలో సముద్రం 23 కిలోమీటర్లు ఒకసారిగా వెనక్కి వెళ్ళిపోవడంతో సముద్రం మధ్యలో లంగర్ వేసిన అతి పెద్ద ఓడలు గట్టుమీద ఉన్నట్టు చిక్కిపోయాయి. అంటే ఇప్పుడు ఈ ఓడలను మళ్లీ సముద్రయానం చేయించాలంటే యధావిధిగా సముద్రం పొంగి రావాలి అయితే ఈ పరిణామం ఇలా ఎందుకు జరిగింది అనేది సముద్రగర్భ శాస్త్రవేత్తలు దీన్ని అరుదైన ప్రకృతి పరిణామంగా భావిస్తున్నారు . సముద్ర భాగంలోకి భూమి వైపు నుంచి బలమైన గాలులు సముద్రంలోకి వీయడం సముద్రంలో ఒత్తిడి తగ్గడం??అలల జోరు బలహీనపడటం వీటన్నింటి కారణాల వల్ల భూభాగం నుంచి ఎదురొచ్చిన బలమైన గాలుల ధాటికి సముద్రం వెనక్కి వెళ్లిందని చెప్తున్నారు. అయితే ఇది తాత్కాలికమైన పరిణామం అని,?కొద్ది గంటల్లోనే మళ్లీ సముద్రం ఒడ్డుకు వచ్చేసిందని కూడా చెప్పారు. అందువల్ల ప్రకృతిలో జరిగే వైపరీత్యాలు ప్రకృతికే తెలుసు. మానవుడికి తెలియదు .. వైపరీత్యం ఉపద్రవం జరిగిన తర్వాత నిర్వచించగలమే గాని దాన్ని అంచనా వేయలేని పరిస్థితి . భారతీయ పురాణాల్లో కూడా ఇలా ఉప్పొంగుతున్న యమునా నదిలో వాసుదేవుడికి దారి ఇచ్చిందని ఉంది. ఇది కూడా అలాంటిదేమో.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన సునీల్ రెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనములు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వ కంగా కలిసారు. నియోజకవర్గంలో పెం డింగ్ లో ఉన్న పనులు, రోడ్ల రెన్యువల్ పను లు మొత్తంగా 250 కోట్ల రూపాయల ప్రతి పాదనలు ఆయనకు అందించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో నియోజకవర్గంలో ఉన్న పుష్కర ఘాట్ లకు రోడ్లను రెన్యువల్ చేసి భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించవల సిందిగా విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రతిపాదిత పనులను పరిశీలించి మంజూరు కొరకు సంబంధిత శాఖ వారికి పంపడం జరిగిందన్నారు.



# చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల ప్రారంభం

**ఆయకట్టు పొలాలకు సాగునీరు విడుదల చేసిన పోచారం శ్రీనివాసరెడ్డి,ఎంపీ సురేష్ శెట్కార్.**



బాన్సువాడ బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని చందూర్ మండల కేంద్రంలో చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ ప్రారంభించారు. అనంతరం ఆయకట్టు పొలాలకు సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందుబాటులోకి రావడంతో చందూర్, వర్ని ప్రాంతాల్లోని వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. దీంతో పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతుల దిగుబడులు, ఆదాయం పెరిగేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

చందూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు



పంపిణీ చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు తెలిపారు.

## చందూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ...

చందూర్ బస్టాండ్ వద్ద బాన్సువాడ–నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మ హారాజ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. నాయ కులు, ప్రజాప్రతినిధులు శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భా స్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17ను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరపాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



ఇందూర్, బతుకమ్మ : సెప్టెంబర్ 17ను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరపాల ని,హైదరాబాద్ నడిబొడ్డున సర్దార్ పటేల్ భారీ విగ్రహం, ప్రపంచస్థాయి మ్యూజియం ఏర్పాటు చేయాలని,ప్రతి జిల్లాలో అమరుల స్మారక కేంద్రాలు నిర్మించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులుదినేష్ పటేల్ కులాచారి డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోనూ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల కోసమే సెప్టెంబర్ 17 వేడుకలను నిర్వహించకుండా చేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి రేవంత్ ఉద్దీన్ లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రజాకార్ల హయాంలో సాగిన బలవంతపు మతమార్పిడులు, రామ్‌జీ గోండ్ సహా వెయ్యి మందిని ఉరితీసిన నిర్మల్ ఉదంతం,వల్లాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన పది మంది బడిపిల్లల హత్య, గుండ్రంపల్లి బావిలో 200 మందిని ఊచకోత కోసిన అకృత్యాలను ఆయన గుర్తుచేశారు. కొమురం భీమ్,దొడ్డి కొమరయ్య వంటి వీరుల త్యాగాలతో పాటు సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పం, ఆపరేషన్ పోలో?సైనిక చర్యల ఫలితంగానే తెలంగాణ విముక్తి సాధించి భారతదేశంలో విలీనమైందన్నారు. రజాకార్లు,ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే దుష్ట చతుష్టయం, కుటుంబ పాలన నుంచి తెలంగాణకు పూర్తి విమోచన లభించాలని పేర్కొన్నారు. భైరాన్‌పల్లి,పరకాల వంటి పోరాట గ్రామాల్లో స్మారక స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు ఈ చరిత్రను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలని, విమోచన పోరాట ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మీనారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, న్యాలం రాజు, పద్మారెడ్డి, బొబ్బిలి వేణు గోపాల్, పోతుల పురుషోత్తం, జగన్ రెడ్డి, ఆనంద్, శంకర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వీడితేనే మంచి భవిష్యత్తు



మోర్తాడ్ బతుకమ్మ: జీవితాలను చిత్తు చేస్తున్న మత్తును వీడితేనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ఈగల్ ఫోర్స్ అడ్వైజర్ కొండవీటి శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. కొందరి లాభాపేక్ష మరికొందరి కి ప్రాణ సంకటంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సేవించడం వల్ల లాభం తప్ప నష్టమే మిగులుతుందని పల్లె పొలిమేరలోకి చేరిన గంజాయిని తరిమేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలను సేవించడం వల్ల విచక్షణ కోల్పోయి చేయరని తప్పులు చేస్తున్నారని ఆయన వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చిన ఎలాంటి పదార్థాలు స్వీకరించకూడదని ఆయన సూచించారు. చిన్నారులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి స్థితిగతులను పరిశీలించాలన్నారు. మోర్తాడ్ ఎస్సై రాము మాట్లాడుతు ప్రజల భద్రతే పోలీస్ ల భాధ్యత అని, ప్రజలు సమాచారం అందిస్తే తప్పుడు విధానాలకు పాల్పాడే వారిని అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో మత్తు పదార్థాలు విక్రయించే వారి సమాచారం అందిస్తే తొందరగా వారిని పట్టుకొని వారిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. మత్తు పదార్థాలతో ఆనందం కంటే అనారోగ్యమే ప్రబలుతుందని అన్నారు. సి పి ఆదేశాల మేరకు ఇప్పటికి అనేక గ్రామాల్లో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోగా ఆనంద్, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వై శ్రీ, గ్రామ పెద్దలు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## డి,ఈ,ఓ,చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

### పిఆర్ టియు ఏర్గట్ల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్

ఏర్గట్ల,బతుకమ్మ: నిజామాబాద్ నెక్సాన్ షోరూమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బెస్ట్ టీచర్ అవార్డు ప్రెజెంటేషన్ కార్యక్రమంలో జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్,చేతుల మీదుగా ఏర్గట్ల మండలానికి చెందిన కె,చక్రపాణి,ఎస్ఏ(హిందీ), జెడ్ పి హెచ్ ఎస్ తడ్‌పాకల్ మరియు బి విజయకుమారి,ఎస్జిటి, ఎంపీపీఎస్ తొర్తిలు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జీఎం శ్రీకాంత్,రమణ గుప్త, ఏజీఎం మధు యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబెల్లి శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్,పి ఆర్ టి యు ఏర్గట్ల మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయులు చక్రపాణి,లకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం కంకణ బద్దులవుదాం

### – ఈగల్ ఫోర్స్ ఆడవైజర్ కొండవీటి శ్యాం ప్రసాద్

భీమ్ గల్, బతుకమ్మ : గ్రామాల పొలిమేరలోకి చేరినమత్తు పదార్థాలను తరిమి కొట్టి డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం అందరం కంకణ బద్దులవుదాం అని ఈగల్ ఫోర్స్ అడ్వైజర్ కొండవీటి శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని లింబాద్రిగుట్టపై నిర్వహించిన యాంటీ డ్రగ్స్ ప్రోగ్రాం లో ఆయన మాట్లాడారు. డ్రగ్స్ తీసుకోవడం వలన జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని. కొందరు లాభాపేక్షతో విక్రయాలు కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన విమర్శించారు. చిన్నారులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆయన కోరారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో గాంజా తో పాటు మత్తు పదార్థాలు విక్రయిస్తే తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి విక్రయాల విషయాన్ని తెలియపరిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. గంజాయి సేవించడం వల్ల అనారోగ్యానికి గురవుతారని ఆయన వివరించారు. గాంజా సేవిస్తూ పట్టుబడితే భవిష్యత్తు అందాకారమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ టీం అడ్వైజర్స్ ఉట్నూర్ సాగర్, అద్యాల శ్రీనివాస్, పంతుల మనోహర్, కొనింటి అనిల్ కుమార్, మీనుగు నాగరాజు, శెట్టి శ్రీనివాస్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పంచాయితీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రం లింగం



హైదరాబాద్, బతుకమ్మ: నంది పేట్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎర్రం లింగం తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమి తుల య్యారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్య క్షుడు భూమన్న యాదవ్ ఎర్రం లింగంకు నియామక పత్రాన్ని అం దజేశారు. ఈ సందర్భంగా గ్రా మాల అభివృద్ధి, సర్పంచుల సంక్షే మం కోసం క్రమశిక్షణతో పని చే యాలని,సంఘం నియమ నిబంధనలకు లోబడి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు సాయిరెడ్డి పాల్గొన్నారు. ఎర్రం లింగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నందిపేట్ ప్రాంతంలో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. సర్పంచుల సమస్యల పరిష్కారానికి, గ్రామ పంచాయితీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎర్రం లింగం తెలిపారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

### ప్రభుత్వానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార డిమాండ్




బిచ్కుంద,బతుకమ్మ: తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలకు గురి ంపుగా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని ఆమె పేర్కొన్నారు. ఈ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి,తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. ప్రజలకు తెలంగాణ చరిత్ర,విమోచన ఉద్యమం గురించి తెలియజేసేలా అధికారిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విమోచన దినోత్సవానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి, రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించాలని అరుణా తార డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కామారెడ్డి జిల్లా యువ మోర్చా నాయకులు బుడల గంగరాజు, శివాజీ పటేల్,లాల య్య,శ్రీ కాంత్,మల్లికార్జున దేశాయ్, ధనూర్ విట్టల్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

### – గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్...

రుద్రూర్, బతుకమ్మ : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ అన్నారు. శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులు రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందే వెసులు బాటు ఉందని, పోర్టబిలిటీ విధానం అందుబాటులో ఉంటుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిస్సార్, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్, బొజగొండ అనీల్, జిపిఓ స్రవంతి, రేషన్ లబ్ధిదారులు తదీతరులు పాల్గొన్నారు.



# 6 వారాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ 1784 కేసులు నమోదు

### కోటి 45,20,000/- జరిమానా
### 124 మందికి వారం రోజులు జైలు శిక్ష
### వివరాలు వెల్లడించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన 6 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 1784 మంది పట్టుబడగా వారిని నిజామాబాద్, బోధన్, అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 124 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ కోటి 45,20,000/- జరిమానా విధించినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 2 నుంచి 12 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 1784 కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికిసంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలని, డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడునన్నారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడునని, మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడు నన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15, 000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడు నని సీపీ తెలిపారు.

### గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో
## శాంతియుతంగా నిర్వహించుకోవాలి
### నగర మేయర్ కూరగాయల ఉమారాణి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గణేష్ మండలి నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర మేయర్ కూరగాయల ఉమారాణి, ఏసీపి ప్రకాష్, 2వ టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ యాదగిరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ గణేష్ మండలి నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని, పోలీసు అధికారులు ఇచ్చే మార్గదర్శకాలను పాటించాలని కోరారు. పోలీసు అధికారులు కూడా ఉత్సవాల సమయంలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ధ్వని వ్యవస్థల పరిమితులు, ఇతర నిబంధనల గురించి మండలి నిర్వాహకులకు వివరించారు. అందరూ సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా జరగాలని అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, వివిధ గణేష్ మండలి నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి
#### జుక్కల్ ఎస్సై మురళి



జుక్కల్, బతుకమ్మ : గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని జుక్కల్ ఎస్సై మురళి అన్నారు. గణేష్ నిమజ్జనం అప్పుడు డిజెలు పెడితే వారి డీజే లు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిపించుకోవాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. డీజే లు వాడకూడని, శాంతి వాతావరణం లో జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# సెప్సిస్‌పై అప్రమత్తతే ప్రాణరక్షణ

### ఇన్‌ఫెక్షన్‌ను నిర్లక్ష్యం చేయవద్దు
### మెడికవర్ వైద్యులు




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సెప్సిస్, తీవ్రమైన ఇన్ఫెక్షన్లపై అవగాహన పెంచడం అత్యంత ఆవశ్యకమని మెడికవర్ వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శరీరంలో ఏర్పడే ఒక చిన్న ఇన్ఫెక్షన్ ప్రాణాంతకమైన పరిస్థితిగా మారడమే సెప్సిస్?దీనికి సకాలంలో సరైన చికిత్స అందించకపోతే అవయవాలు విఫలమై ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని అన్నారు.ప్రపంచ సెప్సిస్ దినోత్సవం పురస్కరించుకుని ఎల్లమ్మ గుట్టలోని మెడికవర్ హాస్పటల్ లో వైద్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ విభాగం డాక్టర్ రమేష్ బొల్లిశెట్టి సెప్సిస్ అనేది శరీరంలో ఇన్ఫెక్షన్‌కు నిరోధక వ్యవస్థ తీవ్రంగా ప్రతిస్పందించినప్పుడు ఏర్పడే ప్రాణాంతకమైన అత్యవసర పరిస్థితి. ప్రతి నిమిషం ఇందులో చాలా విలువైనది. తీవ్రమైన జ్వరం, గుండె వేగం పెరగడం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది రక్తపోటు తగ్గిపోవడం దీని ప్రధాన లక్షణాలు. మెడికవర్ హాస్పిటల్స్‌లోని మా క్రిటికల్ కేర్ విభాగం (ఐసీయూ) అత్యంత అధునాతన లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్,కంటికి రెప్పలా కనిపెట్టే మానిటరింగ్ ద్వారా రోగికి వేగవంతమైన ఆర్గాన్ సపోర్ట్ అందిస్తుందన్నారు. అనస్థీషియాలజీ విభాగం డాక్టర్ వేణు, డాక్టర్ నాగరాజు సెప్సిస్ తీవ్ర రూపం దాల్చినప్పుడు రోగి రక్తపోటు, శ్వాసక్రియ దెబ్బతింటాయి. అలాంటి సమయాల్లో అడ్వాన్స్ డ్ ఎయిర్‌వే మేనేజ్‌మెంట్,వీఐపి విజిలెన్స్,?శరీరంలో కీలక అవయవాలకు రక్తం,ఆక్సిజన్ సరఫరా నిరంతరం జరిగేలా చూడటంలో అనస్థీషియాలజీ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన సర్జికల్ లేదా ఇంటెన్సివ్ కేర్ కేసులలో వేగవంతమైన స్టెబిలైజేషన్ మా ప్రాధాన్యత అన్నారు. ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ ఫణి కృష్ణ , డాక్టర్ జి. రాహుల్ మాట్లాడుతూ సెప్సిస్ చికిత్సలో గోల్డెన్ అవర్ (మొదటి గంట) అత్యంత కీలకమైనది. రోగి ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌కు రాగానే ప్రాథమిక లక్షణాలను గుర్తించి,వేగవంతంగా బ్లడ్ కల్చర్స్ , యాంటీబయోటిక్స్ ప్రారంభించడం ద్వారా ప్రాణాపాయాన్ని అధిగమించవచ్చు. మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగం 24 గంటలూ సజ్జమై, రోగి చేరిన తక్షణమే వేగవంతమైన చికిత్సను అందిస్తుందన్నారు." సెప్సిస్ వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ?ఎంతోమంది బాధితులకు పునర్జన్మ నివ్వడంలో మెడికవర్ హాస్పిటల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. అత్యాధునిక ఐసీయూ సౌకర్యాలు, 24/7 ఎమర్జెన్సీ సేవలు నిపుణులైన వైద్య బృందంతో కూడిన మల్టీడిసిప్లినరీ అప్రోచ్ ద్వారా మెడికవర్ హాస్పిటల్స్ సెప్సిస్ చికిత్సలో ఉత్తమ ఫలితాలను అందిస్తోందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో క్రిటికల్ కేర్ నిపుణులు, ఎమర్జెన్సీ ఫిజిషియన్లు, అనస్థీషియాలజిస్టులు, మైక్రోబయాలజిస్టులు ఇన్‌ఫెక్షియస్ డిసీజ్ నిపుణులు అందరూ కలిసి సమగ్రమైన మల్టీడిసిప్లినరీ బృందంగా పనిచేస్తారన్నారు. సమగ్ర రోగనిర్ధారణ సరికొత్త ల్యాబ్ టెక్నాలజీ ద్వారా ఇన్ఫెక్షన్ కారకాలను త్వరగా గుర్తించడం,టార్గెటెడ్ యాంటీబయోటిక్ థెరపీ: ఇన్ఫెక్షన్‌పై సరిగ్గా పనిచేసే యాంటీబయోటిక్స్ వేగంగా అందించడం, 24/7 ఐసియూ లైఫ్ సపోర్ట్: వెంటిలేటర్, అడ్వాన్స్ హీమోడైనమిక్ మానిటరింగ్, డయాలసిస్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఇన్ఫెక్షన్లను సకాలంలో గుర్తించండి సెప్సిస్ బారిన పడకుండా ప్రాణాలు కాపాడండి" అనేది ఈ ప్రపంచ సెప్సిస్ దినోత్సవం సందేశమన్నారు. ఏ చిన్న ఇన్ఫెక్షన్ తీవ్రమైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను,అధునాతన వసతులున్న మెడికవర్ హాస్పిటల్స్‌ను ఆశ్రయించడం శ్రేయస్కరమన్నారు.

## గణనాథుని రూపంలో వివేకానంద పాఠశాల విద్యార్థులు



జుక్కల్, బతుకమ్మ : వినాయక చతుర్థి సందర్భంగా జుక్కల్ మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు వినూత్న ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు నేలపై కూర్చుని గణనాథుని రూపంలో ఏర్పడి?అచ్చం బొజ్జ గణపయ్య ఆకారం కనిపించేలా తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల సమష్టి కృషితో ఆవిష్కృతమైన గణనాథుని రూపం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.విద్యార్థుల వినూత్న ప్రదర్శనను చూసిన జుక్కల్ మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఐకమత్యాన్ని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జండా మందిరంలో జండాపూజ కార్యక్రమం ప్రారంభం




ఇందూర్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జండా బాలాజి మందిరంలో ఎంతో వైభవంగా జరిగే జండా జాతర సందర్భంగా జండాపూజ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. జండా జాతర ఉత్సవములు -2026 శనివారం నుండి 26వ తేది వరకు జరుగుతుందన్నారు. శనివారం జాతర ప్రారంభ కార్యక్రమము శ్రీ స్వామి వారి జండా పూజ జండా ముత్తవల్లి అజయ్ సంగ్వాయ్ స్వగృహం పెద్ద బజార్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆంజనేయులు, ముత్తవల్లి అజయ్ సంగ్వాయ్ కుటుంబ సభ్యులు, జాలిగం గోపాల్, లవంగ ప్రమోద్, మోర సాయిలు, నర్సింగ్ రావ్, బ్రాహ్మణ సమాజ పెద్దలు, భక్తులు నగర వాస్తవ్యులు పాల్గొన్నారు.

## నిమ్స్ వైద్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, బతుకమ్మ :పుట్టుకతోనే గుండె జబ్బులతో బాధపడుతున్న 19 మంది చిన్నారులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు చేసిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్ ) ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 12 వరకు నిర్వహించిన పీడియాట్రిక్ కార్డియాక్ సర్జరీ క్యాంప్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా వైద్యులు డాక్టర్ డి. రమణ ధన్నపునేని , డాక్టర్ ఎం. అమరేష్ రావు లు ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.క్యాంప్‌లోని 19 మంది చిన్నారుల్లో కేవలం 2 కిలోల బరువున్న రెండు నెలల పసికందుకు కూడా విజయవంతంగా శస్త్రచికిత్స చేయడంపై ముఖ్యమంత్రి వైద్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి , జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారం.

### మద్యం సేవించిన 72 మందికి
### రూ.62 వేల జరిమానా..13 మందికి జైలు శిక్ష.
### పెట్టీ కేసుల్లో 27 మందికి రూ.26,500 జరిమానా.



బాన్సువాడ బతుకమ్మ : జాతీయ మెగా లోక్ అ దాలత్ సందర్భంగా బాన్సువాడ కోర్టు ఆవర ణలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పెం డింగ్‌లో ఉన్న పలు కేసులను పరిష్కరిం చారు.మద్యం సేవించి పట్టుబడిన 72 మం దికి మొత్తం రూ.62,000 జరిమానా వి ధించారు. వీరిలో 13 మందికి జైలు శిక్ష విధించినట్లు బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్ వెల్లడించింది.అదేవిధంగా పెట్టీ కేసులకు సంబంధించి 27 మందికి మొ త్తం రూ.26,500 జరిమానా విధించి కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరిం చేందుకు అవకాశం కల్పించడంతో పాటు, ప్రజలకు న్యాయపరమైన అవగా హన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించినట్లు పోలీసులు తెలిపా రు.ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ సీఐ టి. శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరిం చాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరిం చారు.ప్రజల భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీఐ శ్రీధర్ స్పష్టం చేశారు.

బతుకమ్మ

13 సెప్టెంబర్ 2026 ఆదివారం

# రోడ్డు ప్రమాదంలో మహిళ ఘోర దుర్మరణం

## లారీ చక్రాల కింద నలిగి బడా భీమ్‌గల్ వాసి మృతి

ఇందల్వాయి, బతుకమ్మ : 44వ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు. దంపతులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బడా భీమ్‌గల్ గ్రామానికి చెందిన దుమాల లింబాద్రి, ఆయన భార్య దుమాల సుజాత(35)తో కలిసి కామారెడ్డిలో వ్యక్తిగత పనులు ముగించుకుని తమ మోటార్ సైకిల్‌పై స్వగ్రామానికి తిరుగుపయ నమయ్యారు. మార్గమధ్యలో ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధి లోని చంద్రయాన్ పల్లి గ్రామ శివారులో వెనుక వైపు నుంచి అతివేగంగా వచ్చిన ఒక లారీ ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ తీవ్రంగా అదుపుతప్పి కిందపడిపోగా?సుజాత లారీ వెనుక చక్రాల కింద పడిపోయింది. లారీ చక్రాలు ఆమెపై నుంచి వెళ్లడంతో తీవ్ర రక్తస్రావమై సంఘటన స్థలంలోనే ప్రాణాలు వదిలింది. బైక్ నడుపుతున్న భర్త లింబాద్రి స్వల్ప గాయాలతో బయటపడినప్పటికీ కళ్లముందే భార్య మృతిచెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

### రోడ్డుపై భారీగా నిలిచిన ట్రాఫిక్

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడకు



చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. దట్టమైన రద్దీ ఉన్న ప్రాంతం కావడంతో కాసేపు ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న ఇందల్వాయి ఎస్ఐ సుమలత తమ సిబ్బందితో వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మృత దేహాన్ని పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టు మార్టం నిమిత్తం నిజామాబాద్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతురాలి భర్త దుమాల లింబాద్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమలత తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ వాహనంతో సహా అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు పోలీసులు వెల్లడించారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులు వేగ పరిమితి పాటిస్తూ జాగ్రత్తగా వెళ్లాలని ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు

అలాంటి వ్యక్తి నిన్న అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందుకంటూ కమల్ హాసన్ లెవల్ లో ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన చరిత్రను ప్రజలు మర్చిపోరని శనివారం ఆమె వీడియో సందేశాన్ని రిలీజ్ చేశారు. గుంపు మేస్త్రీ గుంటనక్క కుమ్మక్కయారని కవిత ఆరోపించారు. సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్ రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరు మీదకు బదలాయించాడని దానిపై చర్యలు తీసుకునే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అటు ప్రజా సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీని అధికార, ?ప్రతిపక్షాల గొడవలకు వేదిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

. . . రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్

రేవంత్ రెడ్డి అవినీతిలో మునిగిపోయిన సామ్రాట్ అని కవిత విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఆర్టీఐ చట్టాన్ని ఉపయోగించుకోని రియల్టర్లను బెదిరిస్తే...ఇప్పుడు అధికారంలో ఉండి కుటుంబ సభ్యులు,మంత్రి మండలి మిత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో బ్లాక్ మెయిలర్ల సంఘం పెడితే దానికి రేవంత్ రెడ్డే అధ్యక్షుడవుతారన్నారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు ఆంధ్రా వ్యక్తులతో కలిసి క్యాష్ తో డీల్ చేసి అడ్డంగా దొరికిందెవరని కవిత ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు నుంచే బ్లాక్ మెయిలింగ్ తో అడ్డంగా అక్రమాలకు పాల్పడిన చరిత్ర రేవంత్ ది అన్నారు. అలాంటి వ్యక్తికి అధికారం రావటంతో అవినీతిలో రాటుదేలిన మంత్రులతో కలిసి ఇప్పుడు రాచమార్గంలో అవినీతి సామ్రాజ్యం నిర్మిస్తున్నారన్నారు. అసెంబ్లీలో తనకు కమీషన్ల అవసరమేంటనీ రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి దోచుకునే మిత్రమండలిని, భయంకరమైన కుటుంబాన్ని, అవినీతిలో రాటుదేలిన మంత్రులను భగవంతుండు ఇచ్చాడని చెప్పారు. 22 ఏ ను పొంగులేటికి, ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఇసుక ను సీతక్కకు రాసిచ్చి వారి ద్వారా కమీషన్లు పొందుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని కవిత విమర్శించారు. మూసీ నుంచి ఇసుక వరకు ప్రతి దాంట్లో అవినీతికి పాల్పడుతున్నారని కవిత మండిపడ్డారు. స్వాతిముత్యంలో కమల్ హాసన్ మాదిరిగా అసెంబ్లీలో ఏకపాత్రాభియనం చేస్తూ సుద్దపూసనని నటిస్తే ప్రజలు నమ్మరని అన్నారు.

. . . గుంటనక్కతో గుంపు మేస్త్రీ కుమ్మక్కు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అవినీతి కోసం అటు బీఆర్ఎస్ తో?ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడని కవిత ఆరోపించారు. ముఖ్యంగా గుంటనక్కతో గుంపు మేస్త్రీ కుమ్మక్కయ్యాడని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీష్ రావు తన తండ్రి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడని కవిత చెప్పారు. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలను పంపిస్తానన్నారు. నిజంగా గుంటనక్కతో గుంపుమేస్త్రీ కుమ్మక్కు కాకపోతే చర్యలు తీసుకోవాలని కవిత సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దుమ్ముంటే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

. . . బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉంటేనే సభకు వస్తారా?

అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు...కాంగ్రెస్ కన్నా ఎక్కువగా దోచుకున్నారని కవిత అన్నారు. ఆ పార్టీ నాయకులకు ప్రజల కోసం పోరాటం చేయాలన్న సోయి లేకుండా పోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి తన గొప్పులు చెప్పుకుంటూ సభను తన అడ్వర్ టైజ్ మెంట్ కోసం వాడుకుంటే బీఆర్ఎస్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కౌంటర్ చేసే వాళ్లే సభలో లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలను సస్పెండ్ చేస్తే...కౌన్సిల్ లో ఎందుకు మాట్లాలేదని ప్రశ్నించారు. కౌన్సిల్ లో వాకౌట్ చేయాల్సిన అవసరమేమొచ్చిందని నిలదీశారు. ప్రజలు బీఆర్ఎస్ కు ఎందుకు ఓటు వేశారో అత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. అధికారంలో ఉంటేనేసభకు వస్తారా అంటూ బీఆర్ఎస్ ను ప్రశ్నించారు.

. . . అసెంబ్లీలో పరిణామాలు ఆవేదన కలిగించాయి

అసెంబ్లీలో ఇటీవల జరిగిన పరిణామాలు ఆవేదన కలిగించాయని కవిత అన్నారు. ప్రజా సమస్యలను చర్చించాల్సిన వేదికను అధికార??ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా సమస్యలను వదిలి ఒకరినొకరు తిట్టుకోవటానికే అసెంబ్లీని వేదికగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పది నిమిషాలు అధికార??ప్రతిపక్షాలు కలిసి పనిచేస్తే లక్షలాది మంది ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. కానీ ఆ సోయి మర్చి అధికార??ప్రతిపక్షాలు ప్రజాధనం దుర్వినియోగం చేశాయన్నారు. అటు బీజేపీ సభ్యులుసైతం ప్రజా సమస్యలు వదిలి కాంగ్రెస్ కు కొందరు??బీఆర్ఎస్ కు కొందరు బీఆర్ఎస్ కు మద్దతిచ్చారన్నారు. కాంగ్రెస్??బీఆర్ఎస్??బీజేపీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

. . . కొడంగల్ వేదికగా రేవంత్ పాపాల చిట్టా బయటపెడతాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాపాల చిట్టాను కొడంగల్ వేదికగా బయటపెడతామని కవిత అన్నారు. ఈ నెల 20 న కొడంగల్ లో పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు కొడంగల్ వేదికగానే ముఖ్యమంత్రి అవినీతిని ప్రజలు ముందు పెడతామని కవిత చెప్పారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి?

### డిప్యూటీ తహసీల్దార్ హేమలత



జుక్కల్, బతుకమ్మ : అర్హులైన ప్రతి ఒక్క ఓటరకు ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జుక్కల్ డిప్యూటీ తహసీల్దార్ హేమలత అధికారులకు సూచించారు. శనివారం జుక్కల్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. జుక్కల్ మండలంలో మొత్తం 33688 మంది ఓటర్లు ఉండగా,?వారిలో 11656 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన అవసరమైన పత్రాలను సమర్పించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 7 వరకు గడువు ఇచ్చిందన్నారు. నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న వారి నుంచి అవసరమైన పత్రాలను సూపర్‌వైజర్లు,బీఎల్ఓలు సేకరించాలని హేమలత సూచించారు. ఓటు హక్కు లేని అర్హులైన వారికి కొత్తగా ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటరు కార్డులో పేరు, ఇంటి వివరాలు, గ్రామం పేరు తదితర వివరాల్లో తప్పులు ఉంటే సంబంధిత ఫారాలను పూర్తి చేయించి సరిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త సాయగౌడ్, ఉపసర్పంచ్ షేక్ ఫైర్దౌస్, సూపర్‌వైజర్ సాయి ప్రసాద్, బీఎల్ఓలు శ్రీకాంత్, సంగయ్య, ఖండేరావు తదితరులు పాల్గొన్నారు

## డీజే సౌండ్‌పై బాల్కొండ పోలీసులు కేసు నమోదు

### శబ్ద కాలుష్యం , పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన డీజే సౌండ్ సిస్టమ్ సీజ్



బాల్కొండ, బతుకమ్మ :గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో గణేష్ ఆగమన కార్యక్రమం నిర్వహిస్తున్న మండప నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌ను వినియోగిస్తూ అధిక శబ్దం చేయడం ద్వారా శబ్ద కాలుష్యానికి , పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైనట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే స్పందించిన బాల్కొండ పోలీసులు సంబంధిత నిర్వాహకులపై కేసు నమోదు చేసి, డీజే సౌండ్ సిస్టమ్‌ను సీజ్ చేసి, ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ?జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేడాదిలాగే ఈ సంవత్సరం కూడా టిఎన్జీవో ఆధ్వర్యంలో గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఉద్యోగులందరికీ ,జిల్లా ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. గణపతి నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం టీఎన్జీవో గణేష్ మండలిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగులు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గణనాథుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు సంజీవయ్య,?జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్,సృజన్ కుమార్ తదితరులు హాజరై పంపిణీ చేశారు.

### రాణంపల్లిలో లబ్ధిదారులకు

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం గ్రామ సర్పంచ్ కొండల్వాడి శంకర్ చేతుల మీదుగా రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ మోహన్, నాయకులు నెరుగంటి బాలరాజ్, రేషన్ లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 18 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లాలో వ్యవసాయ రంగానికి లో-వోల్టేజ్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా రోజుకు 18 గంటల పాటు సరఫరా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతాంగం సుమారు 2.5 లక్షల వ్యవసాయ పంపుసెట్ల కింద దాదాపు 6 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడం లో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న అరకొర 7 నుంచి 8 గంటల కరెంట్ కూడా లో-వోల్టేజీతో వస్తుండటం తో వ్యవసాయ బోర్ల మోటార్లు కాలిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పంటలకు సకాలంలో నీరందక అన్నదాతలు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎలాంటి లో-వోల్టేజీ సరఫరా అంతరాయాలు లేకుండా రోజుకు 18 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు,ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మీనారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, తిరుపతిరెడ్డి, గంగారెడ్డి, కర్క గంగారెడ్డి,తోట చిన్నయ్య,రాజేశ్వర్ రెడ్డి,అన్నం గోపీ,పద్మా రెడ్డి,జగన్ రెడ్డి, ఆనంద్,శంకర్ రెడ్డి,నాయిడి రాజన్న, చిరంజీవి పాల్గొన్నారు.